ఏదేవునికి
ఎన్ని ప్రదక్షిణాలు చెయ్యాలి?



నిత్య
జీవితములో...

ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణాలు చేయాలి?

A FIRST BOOK ON DEVOTIONAL STEPS

రచన; సంకలనకర్త :
శతాధిక గ్రంథ సంకలనకర్త,జ్యోతిషశిరోమణి, రెమిడిస్ స్పెషల్ :
బ్రహ్మశ్రీ ఆదిపూడి వేంకటశివ సాయిరామ్
B.Sc.,L.L.B, M.A.(jyothisham)



ప్రకాశకులు : ఫోన్ : 246 2565
మోహన్ పబ్లికేషన్స్
అజంతా హోటల్ ఎదురుగా
కోటగుమ్మం, రాజమండ్రి - 533 101
కాపీరైట్ 2012 వెల : 50-00

నిత్యజీవితంలో దేవుని ప్రదక్షిణములు
(ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణములు చేయాలి?)
A FIRST BOOK ON DEVOTIONAL STEPS

First Edition :
2010

మీరు చదివారా !
నిత్యజీవితములో...
వృక్షదేవతలు
దక్షిణావృతశంఖములు
రుద్రాక్షలు
నవరత్నములు
రత్నాలు – ఉపరత్నాలు
సాలగ్రామములు
నవగ్రహాలు

రచన, సంకలన కర్త :
బ్రహ్మశ్రీ ఆదిపూడి వేంకట శివసాయిరామ్
B.Sc.,L.L.B, M.A.(jyothisham)
9వవీధి, కోదండరామాలయం వీధి, కొరిటెపాడు,
4-7-84, గుంటూరు - 522007
ఫోన్ : (0863) 2353321
సెల్ : 9440262421 (Timings 6 PM to 8 PM)

రచనా సహకారం :
శ్రీమతి ఉప్పలూరి మణి రాఘవేంద్ర, హైద్రాబాద్

ప్రకాశకులు
మోహన్ పబ్లికేషన్స్
కోట గుమ్మం - రాజమండ్రి - 533 101

అంకితం



హైదరాబాదు శివారు ప్రాంతములో చిలుకూరి గ్రామములో వెలసియున్న వేంకటేశ్వరస్వామివారికి (బాలాజీస్వామి) ఈ గ్రంథమును అంకితము యిస్తూ....

EVERY ONE HAS A REASON TO READ

FROM UN REAL TO REALITY

FROM DARKNESS TO LIGHT

FROM DEATH TO IMMORATLITY

(చిలుకూరి బాలాజీ స్వామివారికి భక్తులు మ్రొక్కుకొని 108 ప్రదక్షిణములు చేసిన వారికి అభీష్టఫలప్రాప్తి తప్పక కలుగును.)

సంకలన కర్త

ఆదిపూడి వెంకట శివసాయిరామ్ (లేఖికా చైతన్య)

భక్తి కెరటం - ఆధ్యాత్మిక సాగరం - దైవకటాక్షం - ముక్తితీరం

ఆదిపూడి వారి పుస్తకాలు


చదవండి ! **చదివించండి !!**

ఈ గ్రంథమునకు సహకరించిన రచయితలు, మరియు వారి వ్యాసములు

1. దేవాలయాలలో ప్రదక్షిణ ఎలాచేయాలి ?
   -సాహిత్యరత్న శ్రీ ఎ.వి.రమణకవి గారు-శ్రీకాళహస్తి
2. మన సంస్కృతిలో ప్రదక్షిణ ఆచారాలు
   రాజేంద్ర అనురాధగారు పరిశోధకురాలు
   తెలుగు అధ్యయనశాఖ; ఎస్వియూనివర్శిటీ, తిరుపతి
3. మన ప్రదక్షిణాలే వాళ్ళకు పరిక్రియ
   -శ్రీ పులిగడ్డ వసంతకుమార్‌గారు, విజయవాడ.
4. పరమ పుణ్య ఫలదం ప్రదక్షిణం
   - శ్రీ రెంటాల జయదేవగారు

ఎందరో మహానుభావులు
వీరందరికీ పేరు పేరునా మా హృదయపూర్వక
కృతజ్ఞాతాభివందనములు తెలియజేస్తున్నాము.

-ఆదిపూడి



మా మనవి

ఇది వరకు మేము ప్రచురించిన

శ్రీ గణేశారాధన, నవగ్రహారాధన, శివారాధన, వీరభద్రారాధన, సుబ్రహ్మణ్యారాధన, హనుమదారాధన, శ్రీసాయిఆరాధన, భైరావరాధన శ్రీలక్ష్మీ ఆరాధన, నిత్యజీవితములో రుద్రాక్షలు, నిత్యజీవితములో నవగ్రహాలు, నిత్యజీవితములో సాలగ్రామములు, నిత్యజీవితములో నవరత్నాలు, వృక్షదేవతలు, డోలనవిద్య, దక్షిణావృతశంఖములు, నవగ్రహరెమిడీస్, నవగ్రహ వైభవము, నవగ్రహదర్శనమ్, నవగ్రహవేదం

అత్యద్భుతముగా ప్రశంసలు అందుకున్నవి అందుచే

డా॥ ఆదిపూడి సాయిరామ్‌గారి

నిత్యజీవితములో దేవుని ప్రదక్షిణములు


ఏదేవుని ఎన్ని ప్రదక్షిణములు చేయాలి ?

అనే పుస్తక రాజమును అందించినాము, కావున ప్రతి ఒక్కరు చదవదగినది. చదవటానికి ఇచ్చినచో మళ్ళీ ఈ పుస్తకము తిరిగి మీ వద్దకు, రాదు అంతటి అమూల్యమైన దేవుని ప్రదక్షిణములు గురించి వ్రాసిన పుస్తకము.

MOHAN + ADIPUDI

మా అక్షరం మీ ఆధ్యాత్మికం

బహూకరణ



శ్రీమతి / శ్రీ

..గారికి

..................................సందర్భముగా

నిత్యజీవితములో ప్రదక్షిణములు

ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణాలు చేయాలి.

ఈ పుస్తక రత్నమును బహూకరించడమైనది.

తేది : .... **సంతకం**

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం, రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....

ద్వారకామాయి సాయి మందిరము (రెమెడిస్ టెంపుల్)

భవానీపురం శానిటోరియంవెనుక, కొంతమూరు(గ్రామము) కోరుకొండరోడ్డు, రాజమండ్రి

ఈ మందిరము ప్రత్యేకతలు :

- ✻ తూర్పు గోదావరి,విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలోని మొట్టమొదటగా తూర్పు దిక్కుగా ప్రతిష్ఠించబడిన **ద్వారకామాయి** సాయి పాలరాతి విగ్రహము.
- ✻ మందిరమునకు ఈశాన్యములో తూర్పుగిక్కుగా **సతీసమేతముగా నవగ్రహాలు** కొలువైయున్న దేవాలయము.
- ✻ మందిరమునకు ఉత్తరములో తూర్పుదిక్కుగా **కూర్చున్న నల్లరాతి దత్తాత్రేయ విగ్రహము** మరియు శ్రీ దత్తవర ప్రసాది కార్తవీర్యార్జున చక్రవర్తి ఉన్న ఆలయము
- ✻ మందిరమునకు శైవమునకు **దక్షిణమూర్తి** వైష్ణవమునకు **హయగ్రీవస్వామి,** శాక్తేయమునకు **సరస్వతీదేవి,** ఆదిగురువు నెలకొన్న సన్నిధి.
- ✻ మందిరమునకు వాయువ్యములో తూర్పుదిక్కుగా **పంచశిరస్సుల నాగులు** మరియు **రెండు జంటనాగుల విగ్రహము** ప్రతిష్టించిన సాన్నిధ్యము.
- ✻ **శివపంచాయతనముతో** తూర్పుదిక్కుగా **ద్వారకామాయి సాయివిగ్రహము** ప్రతిష్ఠించబడిన ఏకైక ఆలయము.
- ✻ ఈశాన్యములో **లక్ష్మీనరసింహస్వామి** వాయువ్యములో **రాజరాజేశ్వరీదేవీ** ఆగ్నేయములో **సూర్యనారాయణస్వామి** నైరుతిలో **గణపతిని** మధ్యభాగము **శ్రీసాయీశ్వరుడు** కొలువైన సన్నిధానము, (శ్రీసాయిబాబా, శివలింగము)
- ✻ సుదర్శనమూర్తి, క్షేత్రపాలకుడు ఉన్న సాటిమేటి ఆలయము.
- ✻ **స్వామి అయ్యప్ప** (అయ్యప్పస్వామి దీక్షలకు) గణపతి (గణపత్యమునకు) **కుమార స్వామి** (కౌమారమునకు) శివుని కుమారులు కొలువైన ప్రదేశము.
- ✻ **శ్రీ సీతారామస్వామితో వారి బంటు పంచముఖాంజనేయుడు** ఒకేచోట ఉన్న ఆలయం
- ✻ జగద్గురు శ్రీకృష్ణపరమాత్మ, సుదర్శనమూర్తి ఆయుధము నెలకొన్న దేవాలయము
- ✻ శైవమునకు **రాజరాజేశ్వరీదేవి (పార్వతి)** వైష్ణవమునకు **శ్రీలక్ష్మీదేవి,** బ్రహ్మత్వము నకు సరస్వతిదేవి త్రిమూర్తులుయొక్క **త్రిదేవీలు,** కొలువైన సన్నిధి.
- ✻ **శ్రీలక్ష్మీనరసింహస్వామి, శ్రీసూర్యనారాయణస్వామి** పంచాయతనములో అధిష్ఠించిన పుణ్యక్షేత్రము.
- ✻ పరమేశ్వరుని వాహనము **నందీశ్వరుడు,** మరియు శ్రీ గురువాహనమైన **శ్రీకూర్మం** ప్రతిష్ఠించబడిన సన్నిధి.
- ✻ సకలదేవి దేవతలకు **ద్వారపాలకులు** కూడా నెలకొన్న సన్నిధానము.

ద్వారకామాయి సాయి మందిరము (రెమెడిస్ టెంపుల్)

భవానీపురం శానిటోరియంవెనుక, కొంతమూరు(గ్రామము) కోరుకొండరోడ్డు, రాజమండ్రి

దాతాలారా స్పందించండి చేయూత నివ్వండి..

శ్రీసాయినాధునికి స్వయముగా గురుదక్షిణ సమర్పించండి. మీ జీవితములో సమస్యలను అధిగమించండి.....

శ్రీసాయిభక్తులారా రాజమండ్రి ద్వారకామాయి సాయి మందిరము (రెమిడిస్ టెంపుల్) నందు అనేక కార్యక్రమములు పూర్తి చేయవలసి యున్నది. సుమారు ఇంకనూ 5 లక్షలకు పైగా వెచ్చించి వలసి యున్నది.శ్రీసాయి భక్తులలో అనేక మంది ధర్మదాతలు ఉన్నారు. **శ్రీసాయినాధుడు షిరిడి పుణ్యక్షేత్రములోనే కాదు అన్ని చోట్ల ఉన్నారు.** కావున శ్రీసాయిభక్త శిఖామణులు ముందుకు వచ్చి ఈ మందిరము నిర్మాణము పరిపూర్ణముగా పూర్తిచేయుటకు ముందుకు రావలసినదని ప్రార్థిస్తున్నాము. ఆదిపూడి గ్రంధ అభిమానులారా! స్పందించండి.

చేపట్టవలసిన కార్యక్రమములు

- **రెండు కాంపౌండు వాల్స్ నిర్మించి (ప్రహరీగోడ) సిమెంటుతో ప్లాస్టింగు చేసి తెల్లటి సున్నం వేయవలసియున్నది.**
- **శ్రీ సాయిబాబా వారికి వెండి మకరతోరణము కావలసియున్నది.**
- **మందిరమునకు లోపల రూఫ్ (పైభాగమునకు) ఫ్లాస్ (ఫ్లాస్టఫ్ ఫ్యారిస్) సీలింగు చేసి దానిపై ద్వాదశ రాశుల బొమ్మలు అమర్చుట.**
- **మందిరము చుట్టులోపల బయట ప్రదక్షిణములకు టైల్స్ పరచవలసి యున్నది.**
- **మందిరమునకు ఎలక్ట్రికల్ బెల్ (గుడిగంటలు) మరియు గ్లోసైయన్ బోర్డు కావలసియున్నది.**

మీకు తోచినంత ధనముగాని వస్తురూపముగా గానీ సమర్పించి శ్రీసాయి నాథుని ఆశీస్సులు పొందగలరు. ఆలయము గురించి పూర్తిగా విశేషములు తెలుసుకొనుటకు ఈ క్రింది సెల్ నెం: 9440335622 సంప్రదించగలరు. ఓం శ్రీసాయిరామ్ ఆధ్యాత్మిక చైతన్య కేంద్రట్రస్ట్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా నెం. 10487706142, ఎ.పి.పి.మిల్లు, బ్రాంచి, రాజమండ్రి ఇక్కడ సూచించిన బ్యాంకు నందు అకౌంటులో నగదు రూపముగా జమచేసిన యెడల మీసేవలను పరిపూర్ణముగావినియోగించగల వారము.ఎం.వోద్వారా పైకము పంపదలచిన వారు ఈ క్రింది అడ్రసుకు పంపగలరు.

ద్వారకామాయి మందిరము, భవానీపురం,
శానిటోరియం వెనుక - కోరుకొండ రోడ్డు
రాజమండ్రి, సెల్ నెం: 9440335622

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

తొలిమాట

గ్రంధ రచన ప్రారంభించిన రోజులలో ముందుగా నిత్యజీవితములో రుద్రాక్షలు అనే గ్రంథము వ్రాయుట జరిగినది. తరువాత క్రమములో నిత్యజీవిత ములో నవరత్నములు, రత్నాలు- ఉపరత్నాలు, డోలనవిద్య, వృక్షదేవతలు, సాలగ్రామములు, దక్షిణావృత శంఖములు విడుదలైనవి. ఆ సమయములో దేవుని ప్రదక్షిణములపై ఒక రచన చేయాలని ఆలోచన కలిగినది. కాలక్రమములో 1. ఏ దేవునికి ఏ ప్రసాదము నివేదన చేయాలి? 2. ఏ దేవునికి ఏ దీపారాధన చేయాలి? వ్రాయుట జరిగనది. ఈ రెండు గ్రంథములు వ్రాసిన తరువాత ఏ దేవునికి ఎన్ని ప్రదక్షిణములు ప్రారంభించినాను. ఆవిధముగా ఈ గ్రంధమునకు అంకురార్పణ జరిగినది.

జాతక చక్రములతో ఎంతో మంది ముఖాముఖీగా కలవ టానికి వస్తుంటారు. ఎన్నో సమస్యలు విన్నవిస్తారు. వారి వారి సమస్యలు బట్టి తగిన రెమెడీస్ సూచిస్తూ ఉంటాము. సూచించిన రెమెడీస్ అన్ని ఆచరించేవారు చాలా తక్కువగా ఉంటారు. ముఖ్య ముగా రెమెడిస్ అన్నిటిలో ఎక్కువగా ఆచరించేది ప్రదక్షిణములు మాత్రమే ఎందుకనగా ప్రదక్షిణములు రెమెడి ఖర్చులేనివి. నడక అలవాటుఉన్నవారు వెంటనే ప్రారంభించేది దేవుని ప్రదక్షిణములు.

కేవలము ప్రదక్షిణములు ఆచరించువారివారి సమస్యలు పరిష్కరించు కొన్నవారు ఎంతో మంది ఉన్నారు. కావున దేవుని ప్రదక్షిణములు ఎంతో విలువైనవి. ముందుగా నవగ్రహ ప్రదక్షిణములు కూడ వివరముగా అందించుట జరిగినది. నవగ్రహ ప్రదక్షిణములు ఆచరించేటప్పుడు దానములు చేస్తే మంచి ఫలితములు పొందగలరు. నవగ్రహ ప్రదక్షిణములు చేస్తూ దానములు యివ్వటము నవగ్రహ అనుగ్రహము పొందుతాము అందులో అనుమానములేదు.

ఈ గ్రంథము చదవగానే మీరు కూడ ప్రదక్షిణములు వెంటనే ప్రారంభిస్తా రని ఆశిస్తున్నాను. మీ యిష్ట దేవుని ప్రదక్షిణములుగాని, నవగ్రహ ప్రదక్షిణములు గాని ప్రారంభించ గలరు.

-ఆదిపూడి.

విషయసూచిక

దేవుని ప్రదక్షిణలు

ప్రదక్షిణలు దేవాలయాలలో పాపాలన్ని పటాపంచలవటానికి, దాన ఫలం పుణ్యం పొందడానికి వ్యాధులను నశింపచేసుకోవడానికి చేయాలి. మన పెద్దలు ప్రదక్షిణకు చక్కని అర్థాన్ని తెలియజేశారు. **ప్ర అంటే సర్వభయాలను పోగొట్టేది. ద అనగా మోక్షాన్ని లభింపజేసేది. క్షి అంటే సర్వవ్యాధి నాశనము, ణ అంటే సకల ఐశ్వర్యాలను కలిగించేవి.** ఈ నాలుగు అక్షరాల కలయికే ప్రదక్షిణ. ఎన్నివిధాలుగా చేయవచ్చునో తెలుసుకుందాము.

1. అడుగువెంట అడుగు వేయుట.

2. చేతులు కదలకుండా నమస్కరించుచూ ఉండుట.

3. నోటివెంట భగవన్నామమును స్మరించుట.

4. మనసు సదా పరమాత్మను తలచుట.

పైన తెలియజేసిన ప్రదక్షిణాలలో ఏది చేసినా భగవంతునికి ఇష్టమే. శ్రద్ధలో చేయని ప్రదక్షిణ నిరర్థకము. కాబట్టి ప్రదక్షిణలు చేసేటపుడు కొన్ని నియమాలను పాటించాలి.

1. నెమ్మదిగా అడుగులో అడుగువేస్తూ నమస్కరిస్తూ ప్రదక్షిణచేయాలి.

2. ప్రతి అడుగును వేస్తూ భగవంతుని స్మరించుకోవాలి.

3. ఆత్మప్రదక్షిణ చేసేటపుడు మానవుని ఆత్మను పరమాత్ముని చుట్టూ తిప్పాలి.

4. అపుడు భగవంతునికి భక్తునికి అవినాభావసంబంధం ఏర్పడుతుంది.

5. ఆత్మప్రదక్షిణచేసేటపుడు పృష్ఠమును దేవునికి చూపకూడదు.

పృష్ఠభాగమునుచూపిస్తే భగవంతుని పాత్రకు దూరమై నరకము కలుగుతుంది. ఉత్తమ లోకాలలో ఉన్న పితృదేవతలు కామగ్రస్తులై నరకమునకు వెళతారు. కాబట్టి దేవుని ఎదుట పృష్ఠమును చూపకూడదు. **అలాగే భగవంతుని దర్శనము అయివచ్చేటపుడు వెనుకకు తిరిగి రాకూడదు. మెల్లిగా వెనకకు నడిచి బయటకు వచ్చిన తరువాత ఏ దిశగాఅయినా వెళ్ళవచ్చును.**

ఉత్తమ భక్తులు ప్రదక్షణలను పన్నెండురకాలుగా చేస్తారు.

1వ ప్రదక్షిణ నగారా ధ్వనింప చేస్తూనే చేయవలెను

2వ ప్రదక్షిణ నృత్యముచేస్తూ చేయవలెను.

3వ ప్రదక్షిణ పాటలతో చేయవలెను.

4వ ప్రదక్షిణ మద్దెల మ్రోతతో చేయాలి.

5వ ప్రదక్షిణ పిల్లనగ్రోవి (మురళి) వాయిద్యముతో చేయవలెను.

6వ ప్రదక్షిణ ఘంటానాదముతో చేయవలెను.

7వ ప్రదక్షిణ భజనతో చేయవలెను.

8వ ప్రదక్షిణ శంఖధ్వనితో చేయవలెను.

9వ ప్రదక్షిణ సంగీత ప్రదక్షిణతో చేయవలెను.

10వ ప్రదక్షిణ కొమ్ముబూరల వాయిద్యాలతో చేయవలెను.

11వ ప్రదక్షిణ వేదపఠనముతో చేయవలెను.

12వ ప్రదక్షిణ మననముతో చేయవలెను.

ద్వాదశాక్షరీ మంత్రానికి పన్నెండు ప్రదక్షిణలు గుర్తులు. ద్వాదశాదుల క్రమంలో పన్నెండు ప్రదక్షిణాలకు విడివిడిగా ప్రదక్షిణానికి ముందు ప్రదక్షిణ అయిన తరువాత భగవంతనికి అర్ఘ్యపాద్యాదులు, ధూప, దీప, నైవేద్య, కర్పూర నీరాజనాలు సమర్పించి వింజామరతోవీచి మళ్ళీ ప్రదక్షిణం చేయాలి. ఏ దేవాలయంలో ఏ దేవతలు ప్రధానంగా ప్రతిష్ఠింపబడివుంటారో వారిని ధ్యానించాలి. **శివాలయంలో అయితే "ఓం నమః శివాయ" అంటూ సాయి మందిరంలో అయితే "ఓం శ్రీసాయినాధాయనమః"అని గానీ "ఓం సాయిరామ్" అనిగానీ రామాలయంలో "శ్రీరామ" అని, కృష్ణాలయాలలోగాని అయితే "ఓం భగవతే వాసుదేవాయ" అని స్మరిస్తూ ప్రదక్షిణచేయాలి.** కేవలం భగవన్నామస్మరణకు మనసా వాచా కర్మణా ముక్తికి మార్గమయిన భగవన్నామ స్మరణచేయాలి.

ప్రదక్షిణలు ఎందుకుచేయాలి అంటే విగ్రహం ప్రతిష్టాపనచేసినపుడు విగ్రహం కింద ఎంతో శ్రమకోర్చి జపతపాదులు, హోమాలుచేసి అనుష్ఠానము

చేసి ఆ యంత్రాన్ని శిలాన్యాసము ఇచ్చి విగ్రహాన్ని మంత్ర యంత్రబద్ధంగా ప్రతిష్టిస్తారు. ఆ యంత్రములో దివ్యతేజస్సు, శక్తి నలువైపులా శాంతిపుంజము వలె వ్యాపించి ప్రకాశిస్తుంది. కాబట్టి మనం ప్రదక్షిణ చేసేటపుడు ఆకాంతి మన శరీరానికి తగిలి ఎంతో ఉపశమనంగాను, మనోబలాన్ని ఇస్తుంది కాబట్టి ఆలయాలకు వెళ్ళినపుడు తప్పనిసరిగా శక్తి కొద్ది ప్రదక్షిణలుచేయాలి.

ప్రదక్షిణలను **"దేవాలయంలో కుడివైపున చుట్టివచ్చుట"** అని **అర్థం. ప్రదక్షిణలను ఎవరిశక్తి కొద్దివారు 108,54,27,5,3 చేస్తారు. ఆత్మప్రదక్షిణ, ప్రాకారప్రదక్షిణ, గిరిప్రదక్షిణ అనే రకాలు ఉన్నాయి. వీటిని గురించి ఒక్కొక్కటిగా ఇపుడు తెలుసుకుందాము.**

1. ఆత్మప్రదక్షిణ : గుడులలో మనము సాధారణంగా పూజఅయిన తర్వాత ప్రదక్షిణచేయ మని పంతులుగారు చెపుతారు. **మనం ఆత్మలోనే పరమాత్మ ఉన్నాడని నమ్ముతాము కనుక మనచుట్టూ తిరిగి ఆత్మప్రదక్షిణ చేస్తాము.** ఇది చేసేటపుడు

యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ
తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవం
త్రాహియాం కృపయాదేవి శరణాగతవత్సల
అన్యధాశరణం నాస్తి తమేవ శరణం మమ
తస్మాత్కారుణ్యభావేన రక్షరక్ష జనార్ధన ! (సాయీశ్వర)

అనే శ్లోకాన్ని పఠిస్తాము. దీని అర్థం ఏమిటంటే ఈ జన్మలోను, జన్మాంతరాల యందు ఎన్నెన్ని పాపాలుచేసి ఉంటే ఆ ఆపాపాలన్నీ ఈ ప్రదక్షిణ చేయడంవల్ల ప్రతి అడుగునందు నశిస్తున్నాయి. ఓ దేవా ! శరణాగత వత్సలా! నేను పాపిని పాపకర్ముడను, పాపాత్ముడను పాపకర్మలచే పుట్టిన వాడిని. ఇటువంటి నన్ను రక్షించమని ఆత్మ ప్రదక్షిణ చేస్తాము.

2. ప్రాకార ప్రదక్షిణ ప్రాకార ప్రదక్షిణ అంటే దేవుని మూలవిగ్రహా నికి చేసేది. ప్రాకార ప్రదక్షిణ వలన దైవమేకాక, అష్టదిక్పాలకులకు, ధ్వజస్తంభానికి నమస్కరించి చేస్తారు. అలాగే వారి వారి కర్మానుభవాలను

బట్టి దైవానుగ్రహా నికి పాత్రులవుతారు. దిక్పాలకులు అంటే దిక్కులను పాలించే వారని అర్థం. మనకి ఉన్న 8 దిక్కులకు ఒక్కొక్కదిక్కుకు ఒక్కోఅధిపతి ఉంటారు. వారెవరంటే తూర్పునకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణానికి యమధర్మరాజు, నైరుతికి నిరురుతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరా నికి కుబేరుడు, ఈశాన్యానికి ఈశానుడు వీరేకాక ఊర్ధ్వనికి బ్రహ్మ అధోకి విష్ణువు ఉంటారు. **ప్రాకారప్రదక్షిణలు 4 రకాలు. అవి 1. ధ్వజస్తంభ 2. పాదప్రదక్షిణ 3. నమస్కారప్రదక్షిణ 4. అంగప్రదక్షిణ.**

ఎ) ధ్వజప్రదక్షిణ : ధ్వజస్తంభ ప్రదక్షిణ ప్రాకార ప్రదక్షిణలో కలిసి ఉంటుంది. ఆలయ ప్రధానమూర్తి, ప్రధానమూర్తి యొక్క పైభాగంలోవున్న స్థూలలింగంగా చెప్పబడింది. అదేగోపురం లేదా ధ్వజస్తంభం. ఈ మూడిం టిలో స్వామివారి తేజస్సు ప్రకాశిస్తూ ఉంటుంది. బ్రహ్మోత్సవాలు జరిపే టపుడు ఆయాదేవతల వాహనాలను ధ్వజస్తంభానికి కట్టి ఇతర సకలదేవత లను ఆహ్వానించి వారిని తృప్తిపరుస్తారు. **సకలదేవతలు అనుగ్రహము ధ్వజ స్తంభంతో సహా ఆలయ ప్రదక్షిణచేయడం వలన లభిస్తుంది.**

బి) పాదప్రదక్షిణం : పాదప్రదక్షిణను పడి ప్రదక్షిణ అనికూడ అంటారు. దీనిని మూల విగ్రహందగ్గర నుండి ప్రారంభించి ఒకఅడుగున మరో అడుగును తాకిస్తూప్రాకారానికి ప్రదక్షిణచేస్తారు. ఒకటి లేదా మూడు సార్లు ఈ విధంగా ప్రదక్షిణ చేస్తారు.

సి) నమస్కార ప్రదక్షిణ : నమస్కార ప్రదక్షిణను కన్నడంలో హెజ్జె నమస్కారం అంటారు. **ఈ ప్రదక్షిణను అడుగువేసి ఆ అడుగు దగ్గర సాష్టాంగ నమస్కారం చేయాలి. ఇలా ప్రాకారాన్ని చుట్టి రావాలి.**

డి) అంగప్రదక్షిణ : అంగప్రదక్షిణను పొర్లుదండాలు అనికూడ అంటారు. ధ్వజస్తంభం నుండి సాష్టాంగనమస్కారంతో సవ్యదిశలో ప్రారం భించాలి. అలాదొర్లుకుంటూ ధ్వజస్తంభం దగ్గరకు చేరడంతో అంగప్రదక్షిణ పూర్తి అవుతుంది. ఇలా ప్రదక్షిణచేయడం వలన శరీరంలోని ప్రతి అణువు కూడ భగవంతుని సేవచేసినట్లు భావిస్తారు. కొన్ని దేవాలయాలలో అంగ ప్రదక్షిణ ఎంతో ప్రశస్త్యమైనది. కోరికలు నెరవేరినపుడు భక్తులు ఈ విధంగా ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకుంటారు.

3. గిరి ప్రదక్షిణ : గిరి ప్రదక్షిణ పూర్వకాలం నుండి శివాలయాలలో అన్నిటిలోను ఎంతో ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. **విష్ణువు మోక్షప్రదాత. ఈశ్వరుడు ముక్తి ప్రదాత.** ఋషులు, ప్రమదగణాలు, నందీశ్వరుడు, అష్ట దిక్పాలకులు, యక్షకిన్నెర, కింపురుష గంధర్వులు కైలాసపతి అయిన ఈశ్వరుని అనుగ్రహం పొందడానికి కైలాసగిరి పరిక్రమణ చేసేవారు. **పరిక్రమణ అంటే ప్రదక్షిణకు ఉన్న మరొక అర్థం. గిరిప్రదక్షిణను కొందరు వాడుకభాషలో కొండచుట్టు అని అంటారు. గిరి ప్రదక్షిణకు దక్షిణభారతదేశంలోని నారసింహ స్వామి సింహాచలం, విజయవాడకనకదుర్గ, నారాయణవనం, శ్రీకాళహస్తి, మండలాలలోను ప్రాశస్త్యన్ని కలిగినవిగా చెప్పవచ్చును.** కొన్ని శతాబ్దాలుగా నారాయణ వనంలో గిరిప్రదక్షిణ జరుగుతోంది. పశువుల పండుగ జరిగిన మరునాడు ఈ పండుగను జరుపుకుంటారు.

కాశ్యపమహర్షి, అత్రిమహర్షి, భరద్వాజమహర్షి, వశిష్టమహర్షి, శివ గిరిమీద తపస్సు చేసినట్లు ఆధారాలు చెపుతున్నాయి. అగస్తీశ్వర స్వామిని ప్రతిరోజు తమకుదర్శనభాగ్యం కలిగించాలని మహర్షులు ప్రార్థించారు. దేవ, ఋషులకు ఒకరోజు మానవులకు సంవత్సరకాలంగా పరిగణించబడుతుంది. కనుక స్వామివారు ప్రతిసంవత్సరం కనుమరోజు తన సోదరుడిగా భావించే "కరింబేడు" నాగధాళీశ్వరస్వామివారి దర్శనం కోసం గిరిప్రదక్షిణగా వెళ్తారు. అక్కడ శైవ, వైష్ణవ, శాక్త, ఉత్సవమూర్తులలో కలిసి ఒకే సందర్భంలో భక్తులకు దర్శనం కలిగిస్తారు.

గిరి ప్రదక్షిణ విధానం : ప్రదక్షిణ అంటే గుడిచుట్టూ గిరగిర మూడు సార్లు తిరగడమే కదా అని అనుకుని ఎలాపడితే అలాచేయకూడదు. ప్రతి పనికి ఒక పద్ధతిఉన్నట్లే గిరిప్రదక్షిణకు కూడ ఒక పద్ధతివుంది. దాని ప్రకారం ప్రదక్షిణ చేస్తే ఫలితం దక్కుతుంది. నారాయణవనంలో పరమశివుడు అగస్తీశ్వరస్వామిగా వెలిశాడు. అగస్త్యమునిచే ప్రతిష్ఠించబడటం వలన స్వామికి ఆ పేరువచ్చింది. ఉత్సవమూర్తులతో నారాయణ వనంలోని సముదాయం నుండి మరకదవల్లీ సమేత స్వామివారితో ఊరేగింపుగా బయలుదేరుతుంది. శ్రీ చంపకవల్లీ సమేత శ్రీ పరాశరేశ్వరస్వామి ఆలయం అరుణానది మధ్యలో నారాయణవనం ఉంది. ఈ సంధింపు ఉత్సవంలో అగ్రతాంబూలం అగస్తీశ్వర స్వామితీసుకొంటారు. రెండు ఉత్సవ మూర్తుల సముదాయం కీళగరం వెంకట

పాళం గుండా ఊరేగింపుగా వెళ్తారు. నారాయణ వనంలోని కలుగురమ్మ ఆలయం దగ్గర విశ్రాంతి తీసుకుంటారు. అక్కడనుండి కండ్రిగలోని గోవింద నాయుడు ఊరేగింపు, తుంబూరులోని శ్రీతుంబీశ్వరస్వామి వారితో అరుణా నది తీరంలోనే సంధింపు జరిపిస్తారు. పాలమంగళం మార్గంలో చవరం బాకం, మేళం బాకం, కీళంబాకం, వెలకట్టురు, మూంగాడు, ఇరుసువాయి మార్గంగా నగరికొండ చుట్టూ మండపం దగ్గరకుచేరతాయి. అక్కడ శ్రీకామాక్షి సమేత శ్రీ కరకంఠేశ్వరస్వామివారు స్వాగతహారతి ఇచ్చి సంధింపు స్థలమైన నగరి మంటపానికి వెళ్ళారు. అక్కడ సత్రవాద శివగామి సమేత చిదంబరేశ్వర సంధింపు హారతిచ్చి, తిరుగు ప్రయాణంలో పుత్తూరు మార్గంలోని ఆలయానికి వెళతారు. సంవత్సర కాలంలో చేసిన పాపాలు పోయి సకల సౌభాగ్యాలతో వర్ధిల్లుతారని సంధింపులో స్వామిని తప్పక దర్శిస్తారు. శ్రీకాళహస్తీశ్వర మహత్యంతో ధూర్జటి మహాకవి శ్రీకాళహస్తీ గిరి ప్రదక్షిణ గురించి వివరించారు. శ్రీకాళహస్తిని దక్షిణ కైలాసంగా పిలుస్తారు. శ్రీకాళహస్తిలో గిరి ప్రదక్షిణను కనుమ మరుసటిరోజు, శివరాత్రిరోజు చేస్తారు. వాయులింగేశ్వరునిగా ప్రసిద్ధిచెందిన స్వామి దివ్యగంధాలతో పుష్పాలమాలలతో దివ్యాభరణాలతో ఉమాదేవి సమేతంగా గిరి ప్రదక్షిణచేయడానికి బయలుదేరి ప్రజలను అనుగ్రహిస్తారు.

గిరి ప్రదక్షిణ ఫలితం : ఒకసారి గిరి ప్రదక్షిణచేసినవానికి కోటిసార్లు చేసిన అంగప్రదక్షిణ ఫలితం దక్కుతుంది. దీనివల్ల శివసాన్నిధ్యము కలుగుతుంది. బ్రహ్మకల్ప పర్యంతం కైలాసంలో నివసించే భాగ్యము కలగడానికి పాదప్రదక్షిణ పదివేల సార్లుచేసినంత ఫలితాన్ని ఇస్తుంది. సమూహ ప్రదక్షిణ లక్ష ప్రదక్షిణలు చేసిన ఫలితం గిరిప్రదక్షిణ మూడుసార్లుచేసిన వారికి శివ సాలోక్యము కలుగుతుంది. సమూహకర్తకు లక్ష అశ్వమేధయాగాలుచేసిన ఫలితం దక్కుతుంది. సవ్య అపసవ్యదిశలో ప్రదక్షిణచేసిన వారికి ఫలితం చెప్పనలవికాదని పురాణాలలో చెప్పబడింది. శివకుమారులయిన వినాయకుడు, కుమారస్వామిలలో ఎవరికి గణాధిపత్యం ఇవ్వాలి అని సంశయం కలిగింది. అపుడు శివుడు కుమారులను పిలిచి ఎవరయితే ముందుగా భూప్రదక్షిణచేసివస్తారో వారికి గణాధిపత్యం లభిస్తుందని తెలిపాడు. కుమారస్వామి వెంటనే నెమలి మీద ఎక్కి ప్రదక్షిణ ప్రారంభించాడు. కాని విఘ్నేశ్వ

రుడు పార్వతి పరమేశ్వరులచుట్టూ మూడుసార్లు ప్రదక్షిణచేసి విజయాన్ని పొందాడు. అన్నమాట ప్రకారం గణాధిపత్యాన్ని గణపతికే ఒప్పగించాడు శంకరుడు. పోతన విరచితమయిన మహాభాతర, ప్రహ్లాద చరిత్రలో నవవిధ భక్తిమార్గాలలో ప్రదక్షిణ సేవ ఒకటి వివరించారు. శిష్టసాహిత్యంలో...

తను హృద్భాషల సఖ్యమున శ్రవణమున దాసత్వమున్ మదోనార్చన ముల్ సేవమునాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్ చింతనంబను నీ సజ్జనుడై యుండుట భద్రయందు దలతున్ సత్యంబు దైవోత్తమా అని వర్ణించారు. **హోమాలుచేసినా, హోమగుండంచుట్టూ ప్రదక్షినచేస్తారు. నవదంపతులు వివాహసమయం అగ్నిహోత్రం చుట్టూ ప్రదక్షిణచేస్తారు. తొమ్మిది ప్రదక్షిణలు గ్రహానికి ఒక్కొక్కటి చొప్పున నవగ్రహాలకు చేస్తారు. జానపదులు చెట్లుకు పుట్టకు ప్రదక్షిణం చేస్తారు. ఆదిగురువు జగద్గురువు శంకరాచార్య మానసి పూజలో తాను పనిచేసేటపుడు తిరుగుతున్నపుడు ప్రదక్షిణచేస్తున్నాని అనుకో మంటారు. ఈ విధంగా ప్రదక్షిణకు ఎంతటి మహత్వమున్నదో తెలుస్తుంది.**

చండీశ్వర ప్రదక్షిణం : చండప్రదక్షిణం శివాలయంలో జరిపే ఉత్తమోత్తమమైన ప్రదక్షిణం. ఈ ప్రదక్షిణ చేసేటపుడు సోమసూత్రం దాట కూడదు. అలాచేస్తే ఎన్నిసార్లు ప్రదక్షిణచేసిన ఒకటిగానే లెక్కలోకివస్తుంది. చండప్రదక్షిణంను ఒక్కసారి చేసినా 30వేల ప్రదక్షిణల ఫలితం దక్కుతుంది. శైవాగమగ్రంథాలలో చండ ప్రదక్షిణను గురించి చెప్పారు.

చండస్థానే తు సంకల్ప్య । వృషభౌదౌప్రదక్షిణమ్॥
వృషంచండం వృషం చైవ । సోమసూత్రం పునర్వృషం ॥
చండంచ సోమసూత్రం చ । పునశ్చండం పునర్వృషం ॥
నవప్రదక్షిణోపేతం । యం కుర్యాచ్ఛ ప్రదక్షిణమ్ ॥
త్రింశత్ సహస్ర సంఖ్యాక । ప్రదక్షిణ ఫలం లభేత్ ॥

ఈ ప్రదక్షిణ ఎలా చేయాలి అంటే–

1. మొదట శివాలయంలోని చండీశ్వరునివద్ద సంకల్పించి ప్రదక్షిణ ప్రారంభించాలి. అక్కడ మొదలుపెట్టి సవ్యదిశలో ధ్వజస్తంభంవద్ద ఉండే వృషభం వద్దకు రావాలి. చండీశ్వరుని విగ్రహం శివాలయంలో శివునికి అభిషేకంచేసిన జలం గర్భగుడి నుండి బయటకు వచ్చే ధారగా సోమ సూత్రం దగ్గర ఉంటుంది. చండీశ్వరుని విగ్రహం కనుక లేకపోయినట్లయితే

సోమసూత్రంను చండీశ్వర స్థానంగా భావించవచ్చు.

2. సవ్యదిశలో అక్కడ నుండి చండీశ్వరుని వద్దకు వెళ్ళాలి.

3. చండీశ్వరుని వద్దనుండి వెనక్కి తిరిగి అపసవ్యదిశలో ప్రదక్షిణచేసి తిరిగి ధ్వజస్తంభంవద్దకు రావాలి.

4. ధ్వజస్తంభం నుండి అపసవ్యదిశలో చండీశ్వరుని వరకు తిరగాలి.

5. అపుడు ఆలయాన్ని రెండుసార్లు చుట్టినట్లవుతుంది. మళ్ళీపైన చెప్పినట్లు సోమ సూత్రందగ్గర నుండి సవ్యదిశలో ప్రదక్షిణచేస్తూ ధ్వజస్తంభం దగ్గరున్న వృషభం వద్దకు రావాలి.

6. వృషభం నుండి చండీశ్వరుని దాకా ప్రదక్షిణ చేయాలి.

7. మళ్ళీ చండీశ్వరుని వద్దనుండి అపసవ్యదిశలో ప్రదక్షిణ ప్రారంభించి ధ్వజస్తంభంవద్ద వున్న వృషభం దగ్గరకు వెళ్ళాలి.

8. వృషభం వద్దనుండి అపసవ్యదిశలోనే చండీశ్వరుని వరకు ప్రదక్షిణ చేయాలి.

9. చండీశ్వరుని దర్శించి నమస్కరించి అక్కడ నుండి సవ్యదిశలో ధ్వజస్తంభం దగ్గరవున్న వృషభం దగ్గరకురావాలి. ఇలాచేయడంలో ఒకసారి ప్రదక్షిణ పూఇర్త అవుతుంది. 9 ప్రదక్షిణలు ఒక చండీ ప్రదక్షిణలో ఉన్నాయి. కాబట్టి **ఈ ప్రదక్షిణ ఒకటి చేసినా 30వేల ప్రదక్షిణలు చేసిన పుణ్యం దక్కు తుంది.** ప్రదక్షిణ అయిన తరువాత ధ్వజస్తంభం ఎడమవైపునుండి వెళతామో ఆవైపునుండే రావాలి. **నందీశ్వరుడు శివలింగం మధ్యనుండి రాకూడదు. అలాచేస్తే గత జన్మ పుణ్యఫలం కూడపోతుంది. నందీశ్వరుని ప్రార్థించిన తరువాత మాత్రమే శివుడిని దర్శించుకోవాలి. శివపూజను నందీశ్వరుని అనుమతితోనే చేయాలి.** ధర్మనిర్ణయ చరిత్రికలో పెద్దలు రెండు సోమ సూత్రాలున్న శివాలయంలోను, విష్ణాలయంలో పక్కన ఉన్న శివాలయంలోను అప సవ్యదిశలో ప్రదక్షిణం చేయరాదు. సవ్యదిశలోనే ప్రదక్షిణచేయాలి. స్వయం భూలింగాలయిన ద్వాదశజ్యోతిర్లింగాల క్షేత్రాలలోకూడ సవ్యాపసవ్య ప్రదక్షిణలే చేయాలి. స్వయంవ్యక్తం కాని శివాలయాల్లో శనిత్రయోదశినాడు సవ్యాప సవ్యంగాను, మిగిలిన రోజుల్లో సవ్యంగాను ప్రదక్షిణచేయాలి. గర్భాలయం లోనే సోమసూత్రాన్ని దాటరాదు. సోమసూత్రాన్ని బలినిమిత్తం ద్వారం నుండి ఆరంభించిన ప్రదక్షిణం విషయంలో ఉల్లంఘించవచ్చు. సోమసూత్రాన్ని

మూరెడు విడిచిపెట్టి అనులోమంగా ప్రదక్షిణచేయాలి. ఇది ముక్తి భక్తిదాయకం ఒకచేత్తో నమస్కరించడం, ఒకే ప్రదక్షిణచేయడం, అకాల దర్శనం పూర్వాం చేసిన పుణ్యాన్ని హరిస్తాయి. చండి, వినాయకులకు మాత్రం ఒక ప్రదక్షిన చేయవచ్చు.

భగవంతుని నామంవింటే అశ్రుధారలురావాలి. శరీరం రోమాంచ మవ్వాలి. అలాంటి భక్తి భగవంతుని యందు జనించేంత వరకు సంధ్యా వందనాది కర్మలు ఆచరించడం అవసరం అని శ్రీరామకృష్ణ పరమహంస సెలవిచ్చారు. కాబట్టి ప్రదక్షిణ చేసేటపుడు మనసా వాచా కర్మణా భగవంతు డినే స్మరిస్తూ చతురంగ ప్రదక్షిణం చేయాలి.

ఏ ఏ దేవతలకు ఎన్ని ప్రదక్షిణలు చేయాలి ?

మానవునికి బడిలో విద్యా, సంస్కారం నేర్పబడినట్లే, ఆధ్యాత్మిక ప్రేరణను కనిపించేవి గుడులే. భగంతుడే సమస్త జగత్తుకు కేంద్ర బిందువు. గుడిలో ప్రదక్షిన వలన భగవంతునికి భక్తులు అందరూ సమానదూరంలో ఉంటారు. అందువల్ల దేవుని కరుణకటాక్ష వీక్షణాలు సమాన దృష్టిలో ప్రసరింప బడతాయి. దేవుని కరుణాకటాక్షాలకోసం చేసే ఒక సేవే "ప్రదక్షిణ."

ప్రదక్షిణలు అందరి దేవుళ్ళకు ఒకేవిధంగా ఉండదు. దేవ దేవులను బట్టి ఎన్నిప్రదక్షిణలు చేయలో శాస్త్రాలు చెపుతున్నాయి. గణపతికి 1 సూర్యునకు 1, శివుడికి 9, విష్ణువుకు 7, హనుమంతునికి 11, కుమార స్వామికి 18, సప్తమాతృకలకు 7, రుద్రునకు 8, నవగ్రహాలు, దుర్గాదేవికి 9, సాయి బాబాకు 11 ప్రదక్షిణలు చేయాలి.

గణపతికి ఆలయంలో ప్రదక్షిణం **చేస్తున్నప్పుడు "ఓం గం గణపతియే నమః" అని జపించాలి. శివాలయంలో** ప్రదక్షిణ**చేసేటపుడు "ఓం నమః శివాయ" అనిగాని "ఓం నమోభగవతే సాంబశివాయ అనిగాని" శిఖరదర్శనం చింతనాశనం; ధూళిదర్శనం దుఃఖనాశనం; పాదదర్శనం పాపనాశనం; హరహర మహాదేవశంభో శంకర (లేక)**

యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవం

త్రాహియా కృపయా దేవ శరణాగతవత్సల ॥
అన్యథా శరణంనాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్కారుణ్యభావేన రక్షరక్ష మహేశ్వర
అంటూ ప్రదక్షిణలు చేయాలి.

అమ్మవారికి ప్రదక్షిణ**చేసేటపుడు "ఓం శ్రీమాత్రే నమః"** అని త్రయోదశి ప్రదోషకాలంలో శివాలయంలో ప్రదక్షిణ చేసేటట్లయితే, **గృహస్థులు సవ్యాప సవ్యమైన** ప్రదక్షిణము; **బ్రహ్మచారులు** సవ్యప్రదక్షిణ, **సన్యాసులు అపసవ్య** ప్రదక్షిణ**ము చేయాలి.**

శ్రీ షిరిడిసాయినాథుని దేవాలయంలో ప్రదక్షిణచేసేటపుడు "ఓం శ్రీ సాయిరామ్" అనిగాని "ఓం శ్రీ సాయినాథాయ నమః" అనిగాని చదవాలి. రామాలయంలోగాని, విష్ణాలయాలలోగాని ప్రదక్షిణచేసే టపుడు "ఓం నమో భగవతే వాసుదేవాయ" అనిగాని "ఓం నమో నారాయణాయ" అనిగాని జపించాలి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రదక్షిణ చేసేటపుడు ఓం ఆంజనేయాయ నమః అని–

1. ఆంజనేయం మహావీరం బ్రహ్మవిష్ణు శివాత్మకం
తరుణార్క ప్రభుం శాంతం రామదూతం నమామ్యహమ్ అనిగాని
2. మర్కటేశ మహోత్సాహ సర్వశోకవినాశన్, శత్రుసంహార
మాఃరక్షంతు శ్రియం దాపమమే ప్రభూ

సుబ్రహ్మణ్యస్వామికి ప్రదక్షిణచేసేటపుడు చదవవలసిన శ్లోకము

"ఓం శ్రీశరణభవాయ" అని అంటూ చేయాలి.

అశ్వవృక్షానికి ప్రదక్షిణచేసేటపుడు కింది శ్లోకాన్ని ధ్యానించాలి.

మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణు రూపిణే
అగ్రతో శ్శివరూపాయ వృక్షరాజయతే నమః అంటూచేయాలి.

నవగ్రహాలకు ప్రదక్షిణచేసేటపుడు చదవ వలసిన శ్లోకము

ఆదిత్యాయ సోమాయ మంగళాయ బుధాయ చ
రాహువే కేతవే నమః అంటూ ధ్యాని ంచాలి.

బిల్వవృక్ష (మారేడుచెట్టు) ప్రదక్షిణచేసేటపుడు చదవలసిన శ్లోకము.

"త్రిదళం త్రిగణాకారం త్రినేత్రంచ త్రియాయుధం
త్రిజన్మపాప సంహారం ఏక బిల్వం శివార్పణం" అనాలి.

శ్రీ తులసి వృక్ష ప్రదక్షిణ చేసేటపుడు చదవవలసిన శ్లోకము

యాన్మూలే సర్వతీర్థాని యన్మదేవి సర్వదేవతా !

యదగ్రే సర్వవేదాశ్చ తులసీం త్వాం నమామ్యహమ్.

పైన చెప్పిన విధంగా ఏఏ దేవునికి ప్రదక్షిణచేస్తారో ఆయా శ్లోకాన్ని పఠిస్తూ భగవంతుని కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాం. మంత్ర, తంత్రాలు, జపాలు అన్నికూడ చదువుకున్నవారికయితే పరవాలేదు. మరి చదువు రానివారి పరిస్థితి ఏమిటి అంటే వారు ప్రణయ మంత్రమయిన ఓం కారాన్ని జపించవచ్చు. ఓంకారమహిమ, ఓంకారమేపరబ్రహ్మం,ఓంకార మును మించిన ఉత్తమజ్ఞానంగాని విద్యగాని లేదు. ఓంకారంయొక్క పూర్వ స్వరూపాన్ని ధ్యానించేవారు బ్రహ్మయొక్క సర్వవ్యాపకమైన సూర్యలోకమును పొందుతారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను ఓంకారం సూచిస్తుంది. అంతే కాక ఓంకారం జీవాత్మ జగత్తు పరమాత్మల ఉనికిని వ్యక్తం చేస్తుంది. చరాచర జగత్తు అంతా ఓంకారంతో నిండివుంది. ఓంకారంలోనే సకలవేదమంత్రాలు ప్రారంభంఅయినాయి.

గోవర్ధన గిరి పరిక్రమణ

శైవులు శ్రీకాళహస్తి, ఓంకారేశ్వర్‌లలో గిరిప్రదక్షిణచేస్తే, వైష్ణవులు గోవర్ధనగిరికి పరిక్రమణచేస్తారు. దక్షిణాది రాష్ట్రాల వారికి గిరి ప్రదక్షిణ చేయడం తెలియదు. తిరువణ్ణామలైకొండచుట్టూ ప్రదక్షిణచేస్తారు. నర్మదా నది మధ్యలో ఉన్న ఆలయం దీవిచుట్టూ పరిక్రమాలు బాగా ప్రసిద్ధిచెందినవి. **నదులు సముద్రంలో కలిసేచోట ఒక ఒడ్డునుండి బయలుదేరి, ఆ నది జన్మించిన స్థలంవరకు వెళ్ళి, రెండవ ఒడ్డు నుండి తిరిగి సముద్రందాకా రావటంను నదీపరిక్రమం అంటారు.**

పరిక్రమ మధురలో 3 రకాలుగా ఉంటుంది. మధురవేరు, బృందా వనంవేరు. రెండింటికిమధ్య దూరం 12 కిలోమీటర్లు వుంది. సుప్రసిద్ధమైన ఆలయాలన్ని బృందావనంలోనే ఉన్నాయి. ఇవి అనాది కాలంనాటివి. బృందా వనం ఊరుచుట్టూ ప్రదక్షిణచేయడాన్ని పంచక్రోశి అంటారు. మధురలో 16 కిలోమీటర్ల పరిధిలో ఒకచోట శ్రీకృష్ణ జన్మస్థానం ఉందని విశ్వాసం. యుగళ పరిక్రమ అని బృందావనం, మధుర రెండు ఊళ్ళను కలిపి చేస్తే

అంటారు. సుమారుగా 40 కి.మీ. ఉంటుంది. ఇది శ్రీకృష్ణుడు పెరిగిన ఊరు. బృందావనానికి 22కి.మీ. దూరంలో గోవర్ధన గిరి కలిపి చుట్టూ పరిక్రమణ చేయడాన్ని అంటారు. అంటే 269 కి.మీ. దూరం అన్నమాట. 30 నుండి 40 రోజులు ఈ పరిక్రమణ చేయడానికి పడుతుంది.

బృందావనానికి 22కి.మీ. దూరంలో ఉన్న గోవర్ధనగిరిచుట్టూ పరి క్రమణచేయడమే బాగా ఎక్కువ. దీని ఎత్తు 21 మైళ్ళు, 14 మైళ్ళ కైవారం గల దీనిని శ్రీకృష్ణుడు ఎత్తాడు. ఒకముని శాపం కారణంగా ఇది రోజు రోజుకు "నువ్వుగింజంత" పరిమాణం తగ్గుతోంది. ఈ పర్వతం ప్రస్తుతం 21కి.మీ. కైవారం, 1000 మీటర్ల ఎత్తు ఉంది. దీనిచుట్టూ రకరకాలుగా ప్రదక్షిణలుచేస్తారు. చాలామంది నడుస్తూ ప్రదక్షిణచేస్తారు. కొందరు దీపపు ప్రమిదలు పట్టుకుని ఆరిపోయినప్పుడల్లా వెలిగించుకుంటూ ప్రదక్షిణలు చేస్తారు. సాష్టాంగ ప్రమాణాలు ఒకటిగా చేసుకుంటూ చేస్తారు. దీనికి చాలా రోజులు పడుతుంది. తనచుట్టూ తాము తిరుగుతూ కొండచుట్టూ ప్రదక్షిణ చేస్తారు. దీనికి నెలలు సమయం పడుతుంది. ఒకచిన్న కుండలో పాలుపోసి దానిని పట్టుకుని ప్రదక్షిణచేస్తారు. ఆ పాత్రకి చిన్నరంధ్రం (చిల్లు) ఉంటుంది. కొంతదూరం వెళ్ళే సరికి పాలు మొత్తంకారిపోతాయి. ప్రదక్షిణచేసే వారితో పాటు ఒకరు పెద్ద పాత్రలో పాలు పోసుకుని వుంచుకుంటారు. కుండ ఖాళీ అయినపుడల్లా మళ్ళీనింపుతూ ఉంటాడు. ధార్మిక సంస్థల వారు కొండ చుట్టూ గుడారాలు వేసుకుని ప్రదక్షిణలు చేసేవారికి తినుబండారాలు, పానీ యాలు ఉచితంగా ఇస్తారు.

ఎవరు ఎన్ని రకాలుగా ప్రదక్షిణలు చేసినా ఎవరు ఎన్ని రకాలుగా పూజలు చేసిన అందరూ కూడ తమ కోరికలు తీర్చమనో లేదా ముక్తి కోసమో చేస్తుంటారు. భగవంతుని ఎవరు ఎన్ని రకాలుగా ప్రార్థించినా ఆయన యొక్క కరుణాకృపాకటాక్షాల కోసమే. అటువంటి కరుణను మీరు కూడ పొందాలని పొందుతారని ఆశిస్తున్నాం.

1. సింహాచలగిరిప్రదక్షిణా విధానము : శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానమునందు గిరి ప్రదక్షిణచేస్తారు. ఎక్కువగా గురుపౌర్ణమి పర్వదినము చేస్తారు. గిరిప్రదక్షిణ మొత్తము 32 కి.మీ. ఉంటుంది. దీనిని

బదులుగా చాలా మంది దేవాలయంచుట్టూ 108 ప్రదక్షిణములు చేస్తే "భూప్రదక్షిణ"తో సమానము. గిరి ప్రదక్షిణ సుమారు 50,000వేలమంది ప్రదక్షిణచేస్తారు.

2. దత్తగిరి ప్రదక్షిణ విధానము : దత్తగిరికొండ పోచంపల్లి గ్రామం విజయవాడ హైదరాబాదు హైవే మీద హైదరాబాదు సిటీకి 28 కి.మీ. దగ్గరలోఉన్నది. పౌర్ణమితిథి రోజున దత్తగిరి ప్రదక్షిణచేస్తే చాలామంచిది. శ్రీ జగదీష్‌కుమార్‌గారు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానందగారి శిష్యులు, వీరి ఆశీస్సులతోనే దత్తగిరి కొండ దత్తదేవాలయము నిర్మించెను.

3. దేవరాయనదుర్గగిరి ప్రక్షిణము : దేవరాయని దుర్గఅనుకొండ యముకూరుదగ్గర కర్ణాటక రాష్ట్రములో ఉన్నది. బెంగుళూరుకు 65 కి.మీ. దూరములో ఉన్నది. మరియు దచ్చాస్‌పేట రైల్వేస్టేషన్‌కు 25కి.మీ. దూరములో ఉన్నది. దేవరాయనదుర్గకొండ మీద యోగనరసింహస్వామి, భోగనరసింహస్వామి దేవాలయములు ఉన్నవి. ఈ కొండచుట్టూ అనేకమంది గిరి ప్రదక్షిణ చేస్తారు. భక్తులు కోరిన వరములు తీరుతాయి.

4. అరుణాచల గిరిప్రదక్షిణము : ఎక్కువమంది భక్తులు గిరిప్రదక్షిణ చేసేది అరుణాచలం, పౌర్ణమిరోజున భక్తులు గిరి ప్రదక్షిణకు ప్రాముఖ్యత ఇస్తారు. కార్తీకపౌర్ణమి రోజున కొన్నవేలమంది గిరి ప్రదక్షిణచేస్తారు. కాట్పాడి రైల్వేస్టేషన్‌లోదిగి రాయవెల్లూరు బస్‌స్టేషన్‌లో తిరువణ్ణామలై క్షేత్రమునకు 3 గం॥లోపుగా చేరుకొనవచ్చును. తిరువణ్ణామలై క్షేత్రములో గిరిప్రదక్షిణ మొత్తం 16కి.మీ. దూరము ఉంటుంది. మొత్తము చిన్నగానడిస్తే 6గం॥లో ప్రదక్షిణపూర్తి చేయవచ్చును. గిరిప్రదక్షిణ మొత్తములో 10 శివాలయములు ఉన్నాయి. అంతేగాదు అరుణాచలంలో ముఖ్యముగా దర్శించవలసిన రమణ మహర్షి ఆశ్రమము మరియు వారి సమాధి మందిరము. ఇక్కడకు అనేక మంది విదేశభక్తులు ధ్యాననిమగ్నులై ఉంటారు.

ఆంధ్రప్రదేశ్‌లోని పుణ్యక్షేత్రాలు ప్రదక్షిణావిధానము : విజయవాడ కనకదుర్గదేవాలయమునకు ప్రదక్షిణచేసే అవకాశములేదు. అందుకనే భవానీ మాలలు ధరించిన భక్తులందరు ఇంద్రకీలాద్రి పర్వతమునకు గిరి ప్రదక్షిణ చేస్తారు. ఎక్కువ దూరమైన శ్రమఅని భావించకుండా భవానీ నామస్మరణతో

పూర్తిచేస్తారు. **ద్వారకాతిరుమల** క్షేత్రములో అనేకమంది భక్తులు 108 ప్రదక్షిణ ములేకాకుండా అంగప్రదక్షిణచేసి స్వామివారి అనుగ్రహమునకు పాత్రులగుచున్నారు. **కలియుగవైకుంఠం తిరుమల తిరుపతి** కాలినడకన కొండ ఎక్కి అదే రోజున అంగప్రదక్షిణచేసినవారు అద్భుతమైన ఫలములు శ్రీస్వామివారు అనుగ్రహిస్తున్నారు. కొంతమంది భక్తులు మహాఅంగ ప్రదక్షిణ చేస్తున్నారు. నాలుగు వీధులలో చేసే ఈ మహాఅంగప్రదక్షిణ చాలా కష్టతర మైనది. **గుంటూరుజిల్లా పెదకాకాని** పుణ్యక్షేత్రమునందు భక్తులు నిద్రచేసి తెల్లవారు జామునుండి తడివస్త్రములతో 108 ప్రదక్షిణములు పూర్తిచేస్తారు. అలాగే **ప్రకాశంజిల్లా త్రిపురాంతకంలో బాలత్రిపుర సుందరి** ఆలయములో భక్తులు నిద్రచేసి వేకువజామున తడి వస్త్రములతో 108 ప్రదక్షిణములు అమ్మవారి కృపకొరకు చేస్తారు. **ముఖ్యముగా ఆదివారం రోజున శ్రీకాకుళం జిల్లా అరసవెల్లి** పుణ్యక్షేత్రములో ఎంతోమంది భక్తులు మందిర ప్రాకారములో ప్రదక్షిణలు ఆచరిస్తారు. అలానే **ఖమ్మంజిల్లా భద్రాచల క్షేత్రమునందు** భక్తులు పునర్వసు నక్షత్రమునందు సీతారాముల వారినిదర్శించి 108 ప్రదక్షిణములు చేస్తుంటారు. ఈ విధముగా ఆయా ప్రాంతములతో వారి వారి దగ్గరలోవున్న ఆలయములను దర్శించి ప్రదక్షిణములు చేస్తుంటారు. **ఆంధ్రదేశములో ప్రతి పట్టణములో అనేక శ్రీసాయి మందిరములు** ఉన్నవి. ప్రతి గురువారం అనేక మంది భక్తులు 108 ప్రదక్షిణములు చేస్తుంటారు. అంతేగాక,శ్రీసాయిమందిరములలో ఉన్న మేడిచెట్టు(ఔదంబర వృక్షమునకు) శ్రీగురుపాదుకులుకు దత్తా అనుగ్రహములో 108 ప్రక్షిణములు చేస్తుంటారు.

పాదప్రదక్షిణ

అడుగులో అడుగు వేసుకుంటూ చేయబడేవి పాద ప్రదక్షిణ అంటారు. కుడికాలి బ్రొటనవేలు ఎడమకాలి మడమకితగలాలి. తిరిగి, కుడికాలి మడమ ఎడమకాలి బొటనవేలికి తగలాలి. బొటనవేలి ముందు ఒకనాడి ఉంటుంది. అది పిట్‌యూటరి గ్రంధికి సంబంధించినది ఎప్పుడైతే ఒకకాలి బ్రొటనవేలి చివరను మరోకాలి మడమతో వత్తిడి కలిగస్తామో దానివల్ల ఆ గ్రంధి జాగృతమై మనశరీరంలో మంచి మేధాశక్తి, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. ఈ ప్రక్షిణ పూర్తిచేసేవరకు మనదృష్టి కాలి బొటన వ్రేలు గోరు మీద ఉంచాలి.

నవయోగులు ప్రదక్షిణ ఫలితములు

1. పోతులూరి వీరబ్రహ్మేంద స్వామివారు (కందిమల్లెయ్యపల్లె-బద్వేలు) వారి సమాధిమందిరమునకు 11 ప్రదక్షిణములు చేసిన అభీష్టఫల ప్రాప్తి కలుగును.

2. శ్రీ కాశిరెడ్డినాయన స్వామివారు (జ్యోతిక్షేత్రము) పోరుమామిళ్ళ వారి సమాధిమందిరమునకు 108 ప్రదక్షిణములు చేసిన శుభములు కలుగును.

3. శ్రీ సోరకాయల స్వామివారు (నారాయణవనం-చిత్తూరు) వారి సమాధిమందిరమునకు 108 ప్రదక్షిణములు చేసిన అనంతకోటి శుభములు కలుగును.

4. శ్రీ మొగిలిచర్ల దత్తాత్రేయస్వామివారు (మొగిలిచర్ల-కందుకూరు) వారి సమాధిమందిరమునకు 108 ప్రదక్షిణములుచేసిన మనశ్శాంతి కలుగును.

5. శ్రీమిట్టపాలెం నారాయణస్వామివారు (మిట్టపాలెం-పామూరు) వారి సమాధి మందిరమునకు 108 ప్రదక్షిణములుచేసిన నాగదోషనివారణ కలుగును.

6. శ్రీ రాఘవేంద్రస్వామివారు (మంత్రాలయం-కర్నూలు) వారి బృందావనమునకు 108 ప్రదక్షిణలుచేసిన అనంతకోటి పుణ్యముకలుగును.

7. శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారు (ఆదోని-కర్నూలు) వారి సమాధి మందిరమునకు 108 ప్రదక్షిణములు చేసిన రాజయోగము లభించును.

8. శ్రీ వెంకయ్యస్వామివారు (గొలగమూడి-నెల్లూరు) వారి సమాధి మందిరమునకు 108 ప్రదక్షిణములు చేసిన రాజయోగము లభించును.

9. శ్రీ పాకలపాటి గురువుగారు (నర్సీపట్నం-విశాఖ) వారి సమాధి మందిరమునకు 108 ప్రదక్షిణములు చేసిన శ్రీగురు అనుగ్రహము లభించును.

మీజన్మ నక్షత్రములు-నవగ్రహ ప్రదక్షిణములు

నక్షత్రము	అధిపతి	పాదములు	వారము	ప్రదక్షిణసంఖ్య
అశ్వని	అశ్వనీదేవతలు	1-4	గురువారం	16
భరణి	యముడు	1-4	గురువారం	16
కృత్తిక	అగ్ని	1	గురువారం	16
కృత్తిక	అగ్ని	2,3,4	శనివారం	19
రోహిణి	బ్రహ్మ	1-4	శనివారం	19
మృగశిర	సోముడు	1,2	శనివారం	19
మృగశిర	సోముడు	3,4	బుధవారం	17
ఆరుద్ర	రుద్రుడు	1-4	బుధవారం	17
పునర్వసు	ఆదితి	1,2,3	బుధవారం	17
పునర్వసు	ఆదితి	4	గురువారం	16
పుష్యమి	బృహస్పతి	1-4	గురువారం	16
ఆశ్లేష	సర్పము	1-4	గురువారం	16
మఖ	పితృదేవతలు	1-4	ఆదివారం	18
పుబ్బ	భర్గుడు	1-4	ఆదివారం	18
ఉత్తర	అర్యముడు	1	ఆదివారం	18
ఉత్తర	అర్యముడు	2,3,4	ఆదివారం	18
హస్త	రవి	1-4	శుక్రవారం	20
చిత్త	త్వష్ట	1,2	శుక్రవారం	20
చిత్త	త్వష్ట	3,4	బుధవారం	17
స్వాతి	వాయువు	1-4	బుధవారం	17
విశాఖ	ఇంద్రాగ్నులు	1,2,3	బుధవారం	17
విశాఖ	ఇంద్రాగ్నులు	4	సోమవారం	20
అనూరాధ	మిత్రుడు	1-4	సోమవారం	20
జ్యేష్ఠ	ఇంద్రుడు	1-4	సోమవారం	20
మూల	నైరుతి	1-4	బుధవారం	17
పూర్వాషాడ	ఆపోదేవత	1-4	బుధవారం	17
ఉత్తరాషాడ	విశ్వేదేవతలు	1	బుధవారం	17
ఉత్తరాషాడ	విశ్వేదేవతలు	2,3,4	శుక్రవారం	20
శ్రవణం	విష్ణువు	1-4	శుక్రవారం	20
ధనిష్ట	వసువులు	1-2	శుక్రవారం	20
ధనిష్ట	వసువులు	3-4	శనివారం	19
శతభిషం	వరుణుడు	1-4	శనివారం	19
పూర్వాభాద్ర	అజైకపాదుడు	1,2,3	శనివారం	19
పూర్వాభాద్ర	అజైకపాదుడు	4	మంగళవారం	21
ఉత్తరాభాద్ర	అహిర్బుధ్నుడు	1-4	మంగళవారం	21
రేవతి	పూషుడు	1-4	మంగళవారం	21

మీ జన్మ నక్షత్రములు-దశానాథుడు-నవగ్రహప్రదక్షిణములు

నక్షత్రము	గుణము	స్త్రీ/పురుష	వారము	ప్రదక్షిణ సంఖ్య	నక్షత్రాధిపతి	దశానాథుడు
అశ్వని	దేవ	పురుష	మంగళ	21	అశ్వనీదేవతలు	కేతువు
భరణి	మనుష్య	స్త్రీ	శుక్ర	20	యముడు	శుక్ర
కృత్తిక	రాక్షస	స్త్రీ	ఆది	18	అగ్ని	రవి
రోహిణి	మనుష్య	స్త్రీ	సోమ	20	బ్రహ్మ	చంద్ర
మృగశిర	దేవ	నపుం	మంగళ	21	చంద్రుడు	కుజ
ఆరుద్ర	మనుష్య	స్త్రీ	ఆది	18	శివుడు	రాహు
పునర్వసు	దేవ	పురుష	గురఉ	16	అదితి	గురు
పుష్యమి	దేవ	పురుష	శని	19	బృహస్పతి	శని
ఆశ్లేష	రాక్షస	స్త్రీ	బుధ	17	సర్పములు	బుధ
మఖ	రాక్షస	స్త్రీ	మంగళ	21	పితృదేవతలు	కేతు
పుబ్బ	మనుష్య	స్త్రీ	శుక్ర	20	భగుడు	శుక్ర
ఉత్తర	మనుష్య	స్త్రీ	ఆది	18	అర్యముడు	రవి
హస్త	దేవ	పురుష	సోమ	20	సూర్యుడు	చంద్ర
చిత్త	రాక్షస	స్త్రీ	మంగళ	21	విశ్వకర్మ	కుజ
స్వాతి	దేవ	స్త్రీ	ఆది	18	వాయువు	రాహు
విశాఖ	రాక్షస	స్త్రీ	గురఉ	16	ఇంద్రాగ్నులు	గురు
అనూరాధ	దేవ	పురుష	శని	19	మిత్రుడు	శని
జ్యేష్ఠ	రాక్షస	స్త్రీ	బుధ	17	ఇంద్రుడు	బుధ
మూల	రాక్షస	నపుం	మంగళ	21	రాక్షసుడు	కేతు
పూర్వాషాడ	మనుష్య	స్త్రీ	శుక్ర	20	గంగ	శుక్ర
ఉత్తరాషాడ	మనుష్య	స్త్రీ	ఆది	18	విశ్వదేవతలు	రవి
శ్రవణం	దేవ	పురుష	సోమ	20	విష్ణువు	చంద్ర
ధనిష్ఠ	రాక్షస	స్త్రీ	మంగళ	21	అష్టవసువులు	కుజ
శతభిషం	రాక్షస	నపుం	ఆది	18	వరుణుడు	రాహు
పూ. భాద్ర	మనుష్య	పురుష	గురు	16	అజైకపాదుడు	గురు
ఉ. భాద్ర	మనుష్య	పురుష	శని	19	అహిర్బుధ్నుడు	శని
రేవతి	దేవ	స్త్రీ	బుధ	17	పూషా	బుధ

6

మీరుపుట్టిన జన్మరాసుల ఆధారముగా చేయునవగ్రహప్రదక్షిణలు

రాసుల పేర్లు	రాశ్యాధిపతి	ప్రదక్షిణలసంఖ్య	వారము
మేషము	కుజుడు	21	మంగళ
వృషభము	శుక్రుడు	20	శుక్ర
మిథునము	బుధుడు	17	బుధ
కర్కాటకము	చంద్రుడు	20	సోమ
సింహము	సూర్యుడు	18	ఆది
కన్య	బుధుడు	17	బుధ
తుల	శుక్రుడు	20	వజ్రము
వృశ్చికము	కుజడు	21	మంగళ
ధనస్సు	గురువు	16	గురు
మకరము	శని	19	శని
కుంభము	శని	19	శని
మీనము	గురువు	16	గురు

(మీజన్మ) ఇంగ్లీషు మాసముఆధారముగా చేయు నవగ్రహ ప్రదక్షిణలు

ఇంగ్లీషుమాసము	మాసాధిపతి	చేయవలసినవారం	ప్రదక్షిణలసంఖ్య
జనవరి	కుజుడు	మంగళ	21
ఫిబ్రవరి	శని	శని	19
మార్చి	బుధుడు	బుధ	17
ఏప్రియల్	శుక్రుడు	శుక్ర	20
మే	బుధుడు	బుధ	17
జూన్	చంద్రుడు	సోమ	20
జూలై	రవి	ఆది	18
ఆగష్టు	రాహువు	ఆది	18
సెప్టెంబర్	శని	శని	19
అక్టోబర్	చంద్రుడు	సోమ	20
నవంబర్	గురువు	గురు	16
డిశంబరు	కేతువు	మంగళ	21

సూర్యమానము ఆధారముగాచేయవలసిన నవగ్రహ ప్రదక్షిణములు

సూర్యమానము తేదీనుండి తేదీ వరకు	రాశి	రాశ్యాధిపతి	ప్రదక్షిణ సంఖ్య
మార్చి 21 నుండి ఏప్రియల్ 20 మధ్య	మేషము	కుజుడు	21
ఏప్రియల్ 21 నుండి మే 21 మధ్య	వృషభము	శుక్రుడు	20
మే 22 నుండి జూన్ 21 మధ్య	మిధునము	బుధుడు	17
జూన్ 22 నుండి జూలై 23 మధ్య	కర్కాటకము	చంద్రుడు	20
జూలై 24 నుండి ఆగష్టు 23 మధ్య	సింహము	రవి	18
ఆగష్టు 24 నుండి సెప్టెంబర్ 23 మధ్య	కన్య	బుధుడు	17
సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 23 మధ్య	తుల	శుక్రుడు	20
అక్టోబర్ 24 నుండి నవంబర్ 23 మధ్య	వృశ్చికము	కుజుడు	21
నవంబర్ 24 నుండి డిసెంబర్ 22 మధ్య	ధనస్సు	గురువు	16
డిసెంబర్ 23 నుండి జనవరి 20 మధ్య	మకరము	శని	19
జనవరి 21 నుండి ఫిబ్రవరి 19 మధ్య	కుంభము	శని(రాహువు)	18
ఫిబ్రవరి 20 నుండి మార్చి 20 మధ్య	మీనము	బుధుడు(కేతువు)	21

మీ పుట్టిన తేదినిబట్టి చేయవలసిన నవగ్రహ ప్రదక్షిణములు

పుట్టినతేది	నవగ్రహాలు	ప్రదక్షిణసంఖ్య	వారాము / సమయము
1,10,19,28	సూర్యుడు	18	ఆదివారం ఉ.6గం. నుండి 7గం.వరకు
2,11,20,29	చంద్రుడు	20	సోమవారంఉ.6గం. నుండి 7గం.వరకు
3,12,21,30	గురువు	16	గురువారంఉ.6గం. నుండి 7గం.వరకు
4,13,22,31	రాహువు	18	ఆదివారంసా.4.30నుండిసా.6 వరకు
5,14,23	బుధుడు	17	బుధవారం ఉ.6గం. నుండి 7గం.వరకు
6,15,24	శుక్రుడు	20	శుక్రవారంఉ.6గం. నుండి 7గం.వరకు
7,16,25	కేతువు	21	మంగళవారంఉ.6 నుండి 7గం.వరకు
8,17,26	శని	19	శనివారం ఉ.6గం. నుండి 7గం.వరకు
9,18,27	కుజుడు	21	మంగళవారంఉ.6గం. నుండి 7వరకు

ఏ నెలమధ్య జన్మించినవారుచేయవలసిన నవగ్రహ ప్రదక్షిణములు

తేది నుండి తేది వరకు	నవగ్రహాలు	ప్రదక్షిణసంఖ్య	వారము
15 జనవరి-15 ఫిబ్రవరి	శని	19	శని
15 ఫిబ్రవరి-15 మార్చి	శని	19	శని
15 మార్చి-15 ఏప్రియల్	గురువు	16	గురు
15 ఏప్రియల్-15 మే	కుజుడు	21	మంగళ
15 మే - 15 జూన్	శుక్రుడు	20	శుక్ర
15 జూన్ - 15 జూలై	బుధుడు	17	బుధ
15 జూలై - 15 ఆగష్టు	చంద్రుడు	20	సోమ
15 ఆగష్టు - 15 సెప్టెంబరు	సూర్యుడు	18	ఆది
15 సెప్టెంబరు - 15 అక్టోబరు	బుధుడు	17	బుధ
15 అక్టోబరు - 15 నవంబరు	శుక్రుడు	20	శుక్ర
15 నవంబరు - 15 డిసెంబరు	కుజుడు	21	మంగళ
15 డిసెంబరు - 15 జనవరి	గురువు	16	గురు

గ్రహమహర్దశలు ఆధారముగా చేయవలసిన నవగ్రహ ప్రదక్షిణములు

గ్రహమహర్దశలు	సం॥ములు	వారములు	ప్రదక్షిణసంఖ్య
రవి మహర్దశ	6 సం॥	ఆదివారం	18
చంద్ర మహర్దశ	19 సం॥	సోమవారం	20
కుజ మహర్దశ	7 సం॥	మంగళవారం	21
బుధ మహర్దశ	17 సం॥	బుధవారం	17
గురు మహర్దశ	16 సం॥	గురువారం	16
శుక్ర మహర్దశ	20 సం॥	శుక్రవారం	20
శని మహర్దశ	19 సం॥	శనివారం	19
రాహు మహర్దశ	18 సం॥	ఆదివారం	18
కేతు మహర్దశ	7 సం॥	మంగళవారం	21

గ్రహ అంతర్దశలు ఆధారముగా చేయవలసిన నవగ్రహ ప్రదక్షిణములు

అంతర్దశ	ధరించవలసిన వస్త్రం	దానములు చేయవలసినవి	ప్రదక్షిణ సంఖ్య	వారములు
రవి	ఎరుపు	11/4 కె.జి గోధుమలు	18	ఆదివారం
చంద్ర	తెల్లని	11/4 కె.జి బియ్యం	20	సోమవారం
కుజ	ఎర్రని	11/4 కె.జి కందులు	21	మంగళవారం
బుధ	ఆకుపచ్చ	11/4 కె.జి పెసలు	17	బుధవారం
గురు	పసుపు	11/4 కె.జి శెనగలు	16	గురువారం
శుక్ర	తెల్లని	11/4 కె.జి అలచందలు	20	శుక్రవారం
శని	నల్లని	11/4 కె.జి నల్లనువ్వులు	19	శనివారం
రాహు	కాఫీపొడిరంగు	11/4 కె.జి మినుములు	18	ఆదివారం
కేతు	అన్నిరంగులు	11/4 కె.జి ఉలవలు	21	మంగళవారం

రోగ నిర్ధారణ ఆధారముగా నవగ్రహములకు ప్రదక్షిణములు

రోగములు	నవగ్రహములు
1. అతిసారము, జ్వరము, అగ్నిరోగము, మనోవ్యసనము	18 ఆదివారములు ఉ.6 గం. 18సార్లు
2. స్త్రీసంబంధ వ్యాధి, పాండు, కామెర్లు, నీరసము	20 సోమవారములు ఉ.గం.6గం॥ 20 సార్లు
3. వ్రణములు, శస్త్రబాధ, మశూచి, శ్లేష కఫము	21 మంగళవారము ఉ.గం.6గం॥ 21సార్లు
4. ఉదరబాధ, కుష్టు,అగ్నిమాంద్యము, నొప్పులు, మర్మావయవబాధలు	17 బుధవారములు ఉ.6గం॥ 17సార్లు
5. కనిపించని మర్మస్థానరోగాలు, దీర్ఘ శుక్లనష్టవ్యాధులు, కాళ్ళమంటలు	16 గురువారముఉ.6గం॥ 16సార్లు
6. మేహరోగము, మూత్రరోగము, కామ వికారములు, అతిమూత్రము	20 శుక్రవారములు ఉ.6గం॥ 20సార్లు
7. దారిద్ర్యబాధ, చోరబాధ, అస్థిరత్వము, మానసికక్షోభ, భగరంధ్రవ్యాధులు	19 శనివారములు ఉ.6గం॥19సార్లు
8. అగ్నిమాంద్యము, క్రిమిరోగము,పిచ్చి పిశాచములు బాధలు	18 ఆదివారములు ఉ.6గం॥18సార్లు
9. దురదా, శత్రుపీడ, నీచసాంగత్యము, రహస్యవ్యాధులు	21 మంగళవారములు ఉ.6గం॥ 21సార్లు

నామాక్షరములు ఆధారముగా నవగ్రహములకు చేయు ప్రదక్షిణలు

నామ ప్రథమాక్షరం	ఇంగ్లీషుఅక్షరము	ప్రదక్షిణసంఖ్య	వారములు
చూ, చే, చో, లా	su,che, cho,La	27	మంగళ
లీ, లూ, లే, లో	Li,Lu,Le, Lo	20	శుక్ర
అ, ఈ, ఊ, ఏ	A,E,U,Y	18	ఆది
ఓ, వా, వీ, వు	O,Va, Vi, Vu	20	సోమ
వే, వో, కా, కి	Ve, Vo, Ka, Ki	27	మంగళ
కూ, ఖం, జ, ఛ	Ku,ka,Ja, Cha	18	ఆది
కే, కో, హా, హి	Ke, Ko, Ha, Hi	16	గురు
హు, హే, హూ, డా	Hu, Hi, Ho, Da	19	శని
డీ, డూ, డే, డో	Di, Do, De, Du	17	బుధ
మా, మీ, మూ, మే	Ma, Mi,Mu, Me	27	మంగళ
మో, టా, టీ, టూ	Mo,Ta, Ti,Tu	20	శుక్ర
టే, టో, పా, పి	Te, To, Pa, Pi	16	ఆది
పూ, షం, ణా, ఠా	Poo,Sha,Na,Ra	20	సోమ
పే, పో, రా, రి	Pe,Po,Ta, Ri	27	మంగళ
రూ, రే, రో, త	Ru,Ra, Ro, Ta	18	ఆది
తీ, తూ, తే, తో	Thi,Thu,The,Tho	16	గురు
నా, నీ, నూ, నే	Ne, Ni, No, Ne	19	శని
నో, యా, యీ, యూ	No,Ya, Vi, Vu	17	బుధ
యే, యో, బా, బీ	Ye, Yo, Ba, Bi	27	శుక్ర
బూ, దా, భా, డా	Boo,Dha,Bha,Da	20	శుక్ర
బే, బో, జా, జీ	Be, Bo, Jha,Ji	18	ఆది
జూ, జే, జో, ఖా	Ju,Je, Jo,Khaa	20	సోమ
గా, గీ, గూ, గే	Ga,Gi,Gu,Ge	27	మంగళ
గో, సా, సీ, సు	Go,Sa, Si, Su	18	ఆది
సే, సో, దా, ది	Se, So, Dha, Dhi	16	గురు
దు, శం, ఝూ, థా	Deh, Syam,Ch,Dha	19	శని
దే, దో, చా, చి	Dhe,Dho,Cha,Chi	17	బుధ

నవగ్రహములు, మంత్రజపములు, చేయవలసిన నవగ్రహ ప్రదక్షిణములు

గ్రహము పేరు	వారము/ ఉ. 6గంIIలకు	నక్షత్ర రోజులు	వస్త్రము	ధాన్యం(దానం) 1.25కి.జి	జపించవలసిన మంత్రము	ప్రదక్షిణ సంఖ్య	నివేదించవలసిన ప్రసాదము
సూర్యుడు	ఆదివారం ఉదయం	కృత్తిక ఉత్త,ఉ.షా	ఎర్రటి	గోధుమలు	ఓం హ్రీం సూర్యాయనమః	6	గోధుమరవ్వ పొంగలి
చంద్రుడు	సోమవారం ఉదయం	రోహి,హస్త శ్రవణం	తెల్లటి	బియ్యము	ఓం సోం సోమాయ నమః	10	దద్ధోజనము
కుజుడు	మంగళవారం ఉదయం	మృగశిర,చిత్త ధనిష్ఠ	ఎర్రటి	కందులు	ఓం అం అంగారకాయనమః	7	కందిపప్పుతో వంటకాలు
బుధుడు	బుధవారం ఉదయం	ఆశ్లేష,జ్యేష్ఠ రేవతి	ఆకుపచ్చ	పెసలు	ఓం బుం బుధాయ నమః	17	పెసరహల్వ
గురువు	గురువారం ఉదయం	పున,విశాఖ పూర్వాభాద్ర	పసుపు	శెనగలు	ఓం బృం బృహస్పతయేనమః	16	శనగపిండితో లడ్డులు
శుక్రుడు	శుక్రవారం ఉదయం	భరణి,పుబ్బ పూర్వషాఢ	బూడిద రంగు	అలచందలు	ఓం షుం శుక్రాయ నమః	20	పాలకోవా
శని	శనివారం సాయంత్రం	పుష్య,అనూ ఉత్తరాభాద్ర	నలుపు	నల్లనువ్వులు	ఓం శం శనియే నమః	19	ఆవ పెరుగు నువ్వుండలు
రాహువు	ఆదివారం రాత్రి	ఆరుద్ర,స్వాతి శతభిషం	తేనెరంగు	మినుములు	ఓం ఐం హ్రీం రాహవే నమః	18	మినపగారెలు
కేతువు	మంగళవారం రాత్రి	అశ్వని,మఖ మూల	నానావిధ రంగులు	ఉలవలు	ఓం ఐం హ్రీం కేతవే నమః	7	ఉలవచారు

దేవుళ్లు, ప్రదక్షిణముల సంఖ్య, వారములు

దేవుళ్లు	వారములు	పూజించవలసిననక్షత్రం,దానములు	ప్రదక్షిణలు
శ్రీరాముడు	ఆదివారం	కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాడ, గోధుమలు 11/4కె.జి (శ్రీరామదేవాలయముఅష్టోత్తరపూజ)	18
శ్రీలక్ష్మీదేవి	సోమవారం	రోహిణి, హస్త, శ్రవణం 11/4కె.జి బియ్యం (శ్రీలక్ష్మీ దేవాలయము అష్టోత్తరపూజ)	20
శివుడు	మంగళవారం	చిత్త, మృగశిర, దనిష్ఠ కందులు 11/4కె.జి (ఈశ్వర దేవాలయము అభిషేకము)	21
శ్రీసరస్వతి	బుధవారం	ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి పెసలు 11/4కె.జి (శ్రీ సరస్వతి ఆలయం, అష్టోత్తర పూజ)	17
శ్రీసాయి/దత్త/ రాఘవేంద్ర	గురువారం	పునర్వసు, పూర్వాభాద్ర, విశాఖ శనగలు 11/4కె.జి (శ్రీసాయి/దత్తఆలయము, అష్టోత్తరపూజ)	16
దుర్గాదేవి	శుక్రవారం	భరణి, పుబ్బ, పూర్వాషాడ, అలచందలు 11/4కె.జి (శ్రీదుర్గా దేవాలయము కుంకుమపూజ)	20
కాలభైరవుడు	శనివారం	పుష్యమి, అనూరాద, ఉ.భాద్ర నల్లనువ్వులు 11/4కె.జి (శ్రీ నవగ్రహదేవాలయము తైలాభిషేకం)	19
సుబ్రహ్మణ్యస్వామి	ఆదివారం	ఆరుద్ర, స్వాతి, శతభిషం మినుములు 11/4కె.జి (రాహుకాలం) సుబ్రహ్మణ్య ఆలయం, పుట్ట పూజ)	18
విఘ్నేశ్వరుడు	మంగళవారం	అశ్వని, మఖ, మూల ఉలవలు 11/4కె.జి (గణేశ దేవాలయము, ఉండ్రాళ్లపూజ)	21

నవగ్రహములు,వారములు,సమయం, ప్రదక్షిణముల సంఖ్య

గ్రహాలు	వారములు	సమయము	ప్రదక్షిణసంఖ్య
సూర్యుడు	ఆదివారం	ఉ. 6గం. నుండి 7గంలోపు	18
చంద్రుడు	సోమవారం	ఉ. 6గం. నుండి 7గంలోపు	20
కుజుడు	మంగళవారం	ఉ. 6గం. నుండి 7గంలోపు	21
బుధుడు	బుధవారం	ఉ. 6గం. నుండి 7గంలోపు	17
గురువు	గురువారం	ఉ. 6గం. నుండి 7గంలోపు	16
శుక్రుడు	శుక్రవారం	ఉ. 6గం. నుండి 7గంలోపు	20
శని	శనివారం	ఉ. 6గం. నుండి 7గంలోపు	19
రాహువు	ఆదివారం	సా. 4.30నుండి 6గం. వరకు	18
కేతువు	మంగళవారం	ఉ. 6గం. నుండి 7గం. వరకు	21

నవగ్రహాఅధిదేవతలు,వారములు,సమయం, ప్రదక్షిణలసంఖ్య

అధిదేవతలు	వారము	సమయము	ప్రదక్షిణసంఖ్య
విష్ణువు	ఆదివారం	ఉ. 6గం. నుండి 7గం. లోపుగా	18
మహాలక్ష్మి	సోమవారం	ఉ. 6గం. నుండి 7గం. లోపుగా	20
ఈశ్వరుడు	మంగళవారం	ఉ. 6గం. నుండి 7గం. లోపుగా	21
సరస్వతి	బుధవారం	ఉ. 6గం. నుండి 7గం. లోపుగా	17
శ్రీసాయి	గురువారం	ఉ. 6గం. నుండి 7గం. లోపుగా	16
దుర్గా	శుక్రవారం	ఉ. 6గం. నుండి 7గం. లోపుగా	20
నవగ్రహాలు	శనివారం	ఉ. 6గం. నుండి 7గం. లోపుగా	19
సుబ్రహ్మణ్యస్వామి	ఆదివారం	సా. 4.30నుండి 6గం. లోపుగా	18
గణపతి	మంగళవారం	ఉ. 6గం. నుండి 7గం. లోపుగా	21

నవగ్రహవృక్షదేవతలు, వారములు, సమయం, ప్రదక్షిణల సంఖ్య

అధిదేవతలు	చెట్టు	వారము	సమయము	ప్రదక్షిణసంఖ్య
సూర్యుడు	మారేడుచెట్టు	ఆదివారం	ఉ6. గం. నుండి 7గం.	18
చంద్రుడు	పాలచెట్టు	సోమవారం	ఉ6. గం. నుండి 7గం.	20
కుజుడు	పాలసుగంధి	మంగళవారం	ఉ6. గం. నుండి 7గం.	21
బుధుడు	నేలగుమ్మడి	బుధవారం	ఉ6. గం. నుండి 7గం.	17
గురువు	అరటిచెట్టు	గురువారం	ఉ6. గం. నుండి 7గం.	16
శుక్రుడు	మూలవెంపలి	శుక్రవారం	ఉ6. గం. నుండి 7గం.	20
శని	తేలుమణిచెట్టు	శనివారం	ఉ6. గం. నుండి 7గం.	19
రాహువు	శ్వేతచందనము	ఆదివారం	సా. 4.30నుండి 6గం.	18
కేతువు	పన్నీరుచెట్టు	మంగళవారం	ఉ6. గం. నుండి 7గం.	21

1. నవగ్రహ ప్రదక్షిణములు - సూర్య గ్రహ ప్రదక్షిణ

1. 18 ఆదివారములు ఉ॥6గం॥నుండి7గం॥లోపుగా18సార్లు నవగ్రహములకు ప్రదక్షిణముచేయవలెను.
2. మధ్యలో ఆటంకము కలిగిననూ వారములు కొనసాగించగలరు.
3. స్త్రీలు, పురుషులు, ఏ వయస్సులోవారైనా ప్రదక్షిణములు చేయవచ్చును.
4. ముందుగా శివాలయంలో, ప్రవేశించగానే కాళ్లు కడుగుకొని నవగ్రహాలువద్దకు వెళ్లవలెను.
5. నవగ్రహాలువద్ద ప్రదక్షిణములు పూర్తిచేసుకొని మరలా కాళ్లు కడుగు కొని శివాలయంలోనికి ప్రేశించవలెను.
6. శివాలయములో ఈశ్వరుని దర్శించుకొని, అభిషేక తీర్థం స్వీకరించి తర్వాత అమ్మవారిని దర్శించుకొని నుదుటన కుంకుమ ధరించవలెను.
7. 1 1/4 కేజి గోధుమలుదానం 6 ఆదివారములు బ్రాహ్మణులకుగాని, ఆవుకుగాని సమర్పించవలెను.
8. ప్రత్యేక వారములు నవగ్రహ ప్రదక్షిణలు చేయలేనివారు 18 రోజులు రవి గ్రహ అనుగ్రహము కొరకు వరుసగా ఆటంకములు లేకుండా ప్రదక్షిణములు చేయగలరు.
9. వీలయినంతవరకు ప్రత్యేక వారము ప్రదక్షిణములు చేయువారు తలస్నానం చేసి ఆలయమునకు వెళ్లగలరు. చివరి వారము సూర్య అష్టోత్తరనామార్చన చేయించుకొని రాగలరు.
10. ఓం హ్రీంసూర్యాయనమః మంత్రం మనస్సునందు జపిస్తూ ప్రదక్షిణములు నవగ్రహములకు చేయగలరు.
11. ఉత్తరానక్షత్రములోప్రదక్షిణలప్రారంభిచగలరు.లేదాఆదివారములలోగానిప్రదక్షిణములు ప్రారంభించగలరు.

2. నవగ్రహ ప్రదక్షిణములు - చంద్ర గ్రహ ప్రదక్షిణ

1. 20సోమవారములు ఉ॥6గం॥నుండి7గం॥లోపుగా20సార్లు నవగ్రహములకు ప్రదక్షిణము చేయవలెను.
2. మధ్యలో ఆటంకము కలిగిననూ వారములు కొనసాగించగలరు.
3. స్త్రీలు, పురుషులు, ఏ వయస్సులోవారైనా ప్రదక్షిణములు చేయవచ్చును.
4. ముందుగా శివాలయంలో, ప్రవేశించగానే కాళ్లు కడుగుకొని నవ గ్రహాలు వద్దకు వెళ్లవలెను.
5. నవగ్రహాలువద్ద ప్రదక్షిణములు పూర్తిచేసుకొని మరలా కాళ్లు కడుగు కొని శివాలయంలోనికి ప్రేశించవలెను.
6. శివాలయములో ఈశ్వరుని దర్శించుకొని, అభిషేక తీర్థం స్వీకరించి తర్వాత అమ్మవారిని దర్శించుకొని నుదుటన కుంకుమ ధరించవలెను.
7. 1 1/4 కేజి బియ్యం దానం 10 సోమవారములు బ్రాహ్మణులకుగాని, ఆవుకుగాని సమర్పించవలెను.
8. ప్రత్యేక వారములు నవగ్రహ ప్రదక్షిణలు చేయలేనివారు 20 రోజులు చంద్ర గ్రహ అనుగ్రహము కొరకు వరుసగా ఆటంకములు లేకుండా ప్రదక్షిణములు చేయగలరు.
9. వీలయినంతవరకు ప్రత్యేక వారము ప్రదక్షిణములు చేయువారు తలస్నానం చేసి ఆలయమునకు వెళ్లగలరు. చివరి వారము చంద్రగ్రహ అష్టోత్తరనామార్చన చేయించుకొని రాగలరు.
10. ఓం ఐంచంద్రమసేనమః మంత్రం మనస్సునందు జపిస్తూ ప్రదక్షిణములు నవగ్రహములకు చేయగలరు.
11. హస్తానక్షత్రములోప్రదక్షిణలప్రారంభిచగలరు.లేదాసోమవారములలోగానిప్రదక్షిణములు ప్రారంభించగలరు.

3. నవగ్రహ ప్రదక్షిణములు - కుజ గ్రహ ప్రదక్షిణ

1. 21మంగళవారములు ఉ॥6గం॥నుండి7గం॥లోపుగా21సార్లు నవగ్రహములకు ప్రదక్షిణము చేయవలెను.
2. మధ్యలో ఆటంకము కలిగిననూ వారములు కొనసాగించగలరు.
3. స్త్రీలు, పురుషులు, ఏ వయస్సులోవారైనా ప్రదక్షిణములు చేయవచ్చును.
4. ముందుగా శివాలయంలో, ప్రవేశించగానే కాళ్లు కడుగుకొని నవ గ్రహాలు వద్దకు వెళ్లవలెను.
5. నవగ్రహాలువద్ద ప్రదక్షిణములు పూర్తిచేసుకొని మరలా కాళ్లు కడుగు కొని శివాలయంలోనికి ప్రేశించవలెను.
6. శివాలయములో ఈశ్వరుని దర్శించుకొని, అభిషేక తీర్థం స్వీకరించి తర్వాత అమ్మవారిని దర్శించుకొని నుదుటన కుంకుమ ధరించవలెను.
7. 1 1/4 కేజి కందులు దానం 7 మంగళవారములు బ్రాహ్మణులకుగాని, ఆవుకుగాని సమర్పించవలెను.
8. ప్రత్యేక వారములు నవగ్రహ ప్రదక్షిణలు చేయలేనివారు 21 రోజులు కుజ గ్రహ అనుగ్రహము కొరకు వరుసగా ఆటంకములు లేకుండా ప్రదక్షిణములు చేయగలరు.
9. వీలయినంతవరకు ప్రత్యేక వారము ప్రదక్షిణములు చేయువారు తలస్నానం చేసి ఆలయమునకు వెళ్లగలరు. చివరి వారము కుజగ్రహ అష్టోత్తరనామార్చన చేయించుకొని రాగలరు.
10. ఓం అం అంగారకాయనమః మంత్రం మనస్సునందుజపిస్తూ ప్రదక్షిణములునవగ్రహములకు చేయగలరు.
11. చిత్తానక్షత్రములోప్రదక్షిణలప్రారంభిచగలరు.లేదామంగళవారములలోగానిప్రదక్షిణములు ప్రారంభించగలరు.

4. నవగ్రహ ప్రదక్షిణములు - బుధ గ్రహ ప్రదక్షిణ

1. 17బుధవారములు ఉ॥6గం॥నుండి7గం॥లోపుగా17సార్లు నవగ్రహములకు ప్రదక్షిణము చేయవలెను.
2. మధ్యలో ఆటంకము కలిగిననూ వారములు కొనసాగించగలరు.
3. స్త్రీలు, పురుషులు, ఏ వయస్సులోవారైనా ప్రదక్షిణములు చేయవచ్చును.
4. ముందుగా శివాలయంలో, ప్రవేశించగానే కాళ్లు కడుగుకొని నవ గ్రహాలు వద్దకు వెళ్లవలెను.
5. నవగ్రహాలువద్ద ప్రదక్షిణములు పూర్తిచేసుకొని మరలా కాళ్లు కడుగు కొని శివాలయంలోనికి ప్రేశించవలెను.
6. శివాలయములో ఈశ్వరుని దర్శించుకొని, అభిషేక తీర్థం స్వీకరించి తర్వాత అమ్మవారిని దర్శించుకొని నుదుటన కుంకుమ ధరించవలెను.
7. 1 1/4 కేజి పెసలు దానం 5 బుధవారములు బ్రాహ్మణులకుగాని, ఆవుకుగాని సమర్పించవలెను.
8. ప్రత్యేక వారములు నవగ్రహ ప్రదక్షిణలు చేయలేనివారు 17 రోజులు బుధ గ్రహ అనుగ్రహము కొరకు వరుసగా ఆటంకములు లేకుండా ప్రదక్షిణములు చేయగలరు.
